# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 07 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 275 పేజీలు 08 వెల : 6/-


## ఇక మన జలాలు మనకే

- ఇక మన జలాలు మనకే సింధు జలాలు ఇప్పటి వరకు దేశం దాటి వెళ్లేవి
- ఇకపై భారతీయుల ప్రయోజనాలు, పురోభివృద్ధి కోసమే
- అవి మన భూభాగంలో పారుతాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ




**న్యూఢిల్లీ :** "సింధునదీ జలాలు ఇదివరకు దేశం దాటి వెళ్లేవి. ఇప్పుడు బయటకు వెళ్లకుండా దేశ ప్రయోజనాలకే వినియోగమవుతాయి" అని ప్రధాని మో డీ మంగళవారం స్పష్టం చేశారు. ఎబిపి న్యూస్ ఈవెంట్‌లో పాల్గొన్న మోడీ పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మీడియాలో ఈ మధ్య జలాలపై జోరుగా చర్చ సా గుతోందని, గతంలో భారతీయ హక్కులు విదేశాల్లో ఉప్పొంగేవని, కానీ ఇక ముందు భారతీయ భూభాగంలో పారే జలాలు ఇక్కడి ప్రజల ప్రయోజనం కో సం, వారి పురోగభివృద్ధి కోసమే మన భూభాగంపైనే ఉప్పొంగి ప్రవహిస్తాయ ని అన్నారు. దశాబ్దాల నాటి సింధుజలాల ఒప్పందం రద్దు అయిన తరువాత బహిరంగంగా దానిపై మోడీ వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి. తమ ప్రభుత్వం గత పదేళ్లలో దేశ ప్రయోజనాల కోసం అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుందని, కా నీ గత ప్రభుత్వాలు ఈ విధంగా దృఢమై న నిర్ణయాలు తీసుకోవడంలో వెనుకంజ వేశాయని వ్యాఖ్యానించారు. ఏదైనా ము ఖ్యమైన నిర్ణయం తీసుకునేటప్పుడు ప్ర పంచం ఏం ఆలోచిస్తోందో అని ప్రజలు యోచిస్తుంటారని పేర్కొన్నారు. గత ప్ర భుత్వాలు నిర్ణయం తీసుకునే ముందు తాము ఓట్లు పొందగలుగుతామా లేదా తమ పదవి పదిలమా లేదా అని ఆలోచించేవని అందువల్లనే ముఖ్యమైన సం స్కరణలు ఆలస్యమయ్యేవని విమర్శించారు. ఈ విధంగా ఏదేశం ముందుకు వెళ్లలేదని ప్రధాని పేర్కొన్నారు.

## 15 నుంచి సరస్వతి పుష్కరాలు

- ఏర్పాట్లపై మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు సమీక్ష
- సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి సురేఖ ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 'అంతర్వాహిని'గా ప్రవహించే సరస్వతి నది పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశించారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పుష్కరాలపై మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 14 రాత్రి 10.35 గంటలకు మిధున రాశిలోకి బృహస్పతి ప్రవేశించడంతో పుష్కర కాలం ప్రారంభమవుతున్నందున.. అప్పటికే ఏర్పాట్లు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 15 ఉదయం నుంచి నుంచి 12 రోజుల వరకూ భక్తులు పుణ్య స్నానాలు చేస్తారని సురేఖ, శ్రీధర్‌బాబు చెప్పారు. భక్తులకు పుష్కర ఏర్పాట్ల సమగ్ర సమాచారం తెలిపేందుకు ప్రారంభించి సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ల్లో పూర్తి వివరాలు అందజేయాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున చలువ పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి తగినట్లు రాష్ట్రంలోని కీలక ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు సూచించారు. ఈ నెల 15, 16 తేదీల్లో మెదక్‌లోని రంగంపేట శ్రీగురుమదనానంద సరస్వతి స్వాములు పుష్కరాలను ప్రారంభిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో రోజుకో పీఠాధిపతి పుష్కర స్నానం చేస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ నెల 15న ప్రారంభమయ్యే సరస్వతి నది పుష్కరాలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ ఆహ్వానించారు. జుబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అక్కడే ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్‌లకూ ఆహ్వాన పత్రికలు అందించారు.

## ఆర్‌టిసి సమ్మె తాత్కాలిక వాయిదా




- పొన్నం ప్రభాకర్‌తో జెఎసి నేతల చర్చలు దీర్ఘకాలిక సమస్యలపై చర్చ
- సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం
- సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని జెఎసి హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్:

రాష్ట్రంలో ఆర్‌టి సి కార్మికులు బుధవారం నుండి జరుప తలపెట్టి న సమ్మె వాయిదా పడింది. రవాణా శాఖ మం త్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్‌టిసి జెఎసి నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె వాయిదా వేస్తున్నట్లు జెఎసి నేతలు ప్రకటించారు. తమ డి మాం డ్లు నేరవేర్చా లని, లేనిపక్షంలో మే 7 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతామని ఆర్‌టిసి జెఎసి నాయకులు ప్రభుత్వానికి, ఆర్‌టిసి యాజమాన్యానికి నో టీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సచివాలయంలో సి పిఐ రా ష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాం బశివరా వు, జెఎసి నేతలను మంత్రి పొన్నం ప్ర భాకర్ వద్ద కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మం త్రితో జరిగిన జెఎసి నేతల చర్చల్లో ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరాం, దేవరకద్ర ఎంఎల్‌ఎ జి. మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు. చర్చల సందర్భంగా ఆర్‌టిసి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని జెఎసి నేతలు ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఈ సమస్యలన్నింటిని ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామ ని, ఆర్‌టిసి శ్రేయస్సు దృష్టా సమ్మె విరమించాల ని కోరడంతో జెఎసి నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ జెఎసి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రితో జరిపిన చర్చల్లో జెఎసి నేతలు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎస్. బాబు, డిప్యూటీ జనరల్ సెక్రటరి పి. అప్పారావు, టిఎం యు అధ్యక్షులు ఎఆర్ రెడ్డి, టిజెఎంయు రాష్ట్ర అధ్యక్షులు డివికె రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జిపిఆర్ రెడ్డి, ఎన్ఎంయు నాయకులు వి. బాబు, బికెయు నాయకులు ఎ. రాములు పాల్గొన్నారు. మళ్లీ సమ్మెకు దిగుతాం బీ సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్‌టిసి జెఎసి ప్రకటించింది. మంత్రితో చర్చలు జరిపిన అనంతరం జెఎసి నేత లు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్‌టిసి సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది.

## ఓబులాపురం మైనింగ్ కేసులో 7గురికి శిక్ష ఖరారు

- 15 సంవత్సరాలుగా సుదీర్ఘ విచారణ నిందితులకు శిక్ష ఖరారు
- 219 మంది సాక్షులు, 3400 అప్పటి సీబీఐ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సిబిఐ కోర్టులో ఛార్జ్ షీట్
- ఓఎంసీ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, ప్రస్తుత కర్ణాటక ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డికి 7 సంవత్సరాల జైలు రూ.లక్ష జరిమానా
- నిర్దోషిగా బయటపడ్డ మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి
- కోర్టు డిశ్చార్జ్ తో బయటపడ్డ ఐఏఎస్ అధికారిని శ్రీలక్ష్మి
- నిందితుల అరెస్ట్ జైలుకు తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్.



నిర్దోషిగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి



కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల్లో అక్రమమైన జరిగిన ప్రదేశం



దోషిగా గాలి జనార్దన్ రెడ్డి



డిశ్చార్జ్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి



ఫిర్యాదు చేసిన తపాల గణేష్

2007 నుండి 2009 మధ్యకాలంలో అనంతపురం జిల్లా డి హీరాలాల్ మండలం, మన పండగ గుడి గ్రామాల పరిధిలో 2007 నుండి 2009 అనుమతులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వకాలు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులలో జరిగిన ఓబులాపురం ఐరన్ వోర్ మైనింగ్ తవ్వేసి ఇష్టానుసారంగా ఎగుమతి చేయడంతో ప్రభుత్వానికి రూ.884 కోట్ల నష్టం వాటిలినట్లు నాడు బాధితుడు తపాల గణేష్ అప్పటి ముఖ్యమంత్రి రోషయ్యకు చేసిన ఫిర్యాదుపై సిబిఐ విచారణ జరిపి హైదరాబాదులోని సిబిఐ కోర్టులో క్రిమినల్ కేసు నమోదు చేసిన కేసులో ఎట్టకేలకు న్యాయం గెలిచింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం సిబిఐ వేలువరించిన తీర్పుతో న్యాయదేవత గెలిచింది. న్యాయస్థానాల పట్ల ప్రజల్లో గౌరవం పెరిగింది. మాజీ మంత్రి, ప్రస్తుత కర్ణాటక ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డికి ఏడు సంవత్సరాల శిక్షణ ఖరారు చేస్తూ, లక్ష రూపాయల జరిమానాను విధించింది. ఏ9, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డితో పాటు ఏ8 కృపానందంలను నిర్దోషిగా ప్రకటించింది, మరో ఏ6, నిందితురాలు ఐఏఎస్ అధికారి శ్రీ లక్ష్మిని గతంలో సిబిఐ కోర్టు కేసు నుండి డిశ్చార్జి చేసింది. మిగతా నిందితులకు శిక్షణను ఖరారు చేసి ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల జరిమానాలను విధించింది. గాలి జనార్దన్ రెడ్డి కేసు వివరాల లోకి వెళ్తే.. గాలి జనార్దన్ రెడ్డి 2007, 2009 మధ్యకాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఐరన్ ఫోర్ త్రవ్వకాల అనుమతులు తీసుకొని ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దులను చెరిపేసి కర్ణాటక రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఐరన్ ఓర్ త్రవ్వకాలు జరిపి ఇతర రాష్ట్రాలు దేశాలకు చేసి సుమారు కోట్ల ఐదు రూపాయలు ఘటించినట్లు అప్పట్లో ఆయనపై బాధితులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశ య్య అట్టి ఫిర్యాదులను ఢిల్లీలోని సిబిఐ కార్యాలయానికి పంపించిన విషయం తెలిసిందే. 2009లో సిబిఐ జేడి లక్ష్మీనారాయణ రంగ ప్రవేశం చేసి క్రిమినల్ కేసును నమోదు చేసుకున్నారు. న్యాయానికి రక్షించే తత్వం కలిగిన జేడీ లక్ష్మీనారాయణ ఈ కేసును సుదీర్ఘంగా విచారణ జరిపి హైదరాబాద్ సిబిఐ కోర్టులో కేసు నమోదు చేశారు. అనంతరం మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డిని ఓబులాపురంలో అరెస్ట్ చేసి హైదరాబాదులోని చంచల్ గూడ జైలుకు తరలించారు. అంతేగాక జేడీ లక్ష్మీనారాయణ సమగ్రంగా దర్యాప్తు చేస్తూ ఏ1గా పివి శ్రీనివాస్ రెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3 గా, అప్పటి కనుల శాఖ డైరెక్టర్ వీడి రాజగోపాల్, ఏ4 గా ఓఎంసి మైనింగ్ కంపెనీ, ఏ5 గా లింగారెడ్డి, ఏ6గా, ఐఏఎస్ అధికారిని శ్రీలక్ష్మి, ఏ7గా, గాలి జనార్ధన్ రెడ్డి పర్సనల్ సహాయకుడు మిఫజ్ అలీఖాన్,ఏ8 గా, మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా, మాజీ మంత్రి సవిత ఇంద్రారెడ్డి పేర్లను

మిగతా 6లో..

## ఆర్ఆర్ఆర్ సౌత్‌లో..మార్పులు

- 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా అలైన్‌మెంట్లు
- రేడియల్ రోడ్ల పనుల ప్రక్రియను వేగవంతం చేయాలి
- ట్రాఫిక్ సిగ్నళ్లు లేకుండా రోడ్డు దాటే ఏర్పాట్లుండాలి
- ఆర్అండ్‌బీ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్:



రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణభాగం అలైన్‌మెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పొరపాట్లకు తావివ్వొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మార్గంలో అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రా మాల విషయంలో ముందుగానే లైడార్ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణం, వాటికి సంబంధించి జంక్షన్లు, అనుసంధానం ఉండాలని సూచించారు. శాటిలైట్ టౌన్‌షిపలు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలన్నారు. మంగళవారం ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం, రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణాలపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ బయటకు వెళ్లే ప్రాంతంలో అవసరమైన స్థాయిలో ట్రంపెట్‌లు నిర్మించాలని, ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నళ్లు లేకుండా రోడ్డు దాటేలా ఉండాలని సూచించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను పరిశీలించి పలు మార్పులు సూచించారు. హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్ నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి కూడా సీఎం పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆ మార్గంలో పారిశ్రామిక

మిగతా 6లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
07-05-2025


## తెలుగుదేశం బలోపేతానికి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం పార్టీ సంస్థ గతంగా బలోపేతం చేయడానికి మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ పరిశీలకులు శ్రీ రాపోలు నరసింహ,అలాగే బడుగు లక్ష్మయ్య విచ్చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గ జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. 11 మందితో ఆడ్ హక్ కమిటీలను ఏర్పాటు చేశామని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, కుందారపు యాదయ్య, నరి నరసింహ, బొల్లెపల్లి భగవంతు, డాక్టర్ వెంకటేశం, ముత్యాల బిక్షపతి, దుబ్బాక స్వామి, వావిళ్ళ సత్తయ్య, గోలి వెంకటేష్, ఎర్ర మహేష్, ఈదుల ముత్యాలు, సత్తిరెడ్డి, అప్పిడి మల్లారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 'వరల్డ్ యూనివర్సిటీ స్విమ్మింగ్ పోటీలకు మిట్టపల్లి రిత్విక'

- ఆలిండియా యూనివర్సిటీ 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో గోల్డ్ మెడల్
- జూలైలో జర్మనీలోని బెర్లిన్ లో జరిగే 2025 వరల్డ్ స్విమ్మింగ్ కు రిత్విక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక అంతర్ విశ్వవిద్యాలయాల ప్రపంచ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైంది. ఆల్ ఇండియా యూనివర్సిటీ సెలక్షన్ ట్రయల్స్ ఫర్ వరల్డ్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ - 2025 స్విమ్మింగ్ పోటీలను ఏప్రిల్ నెల 24, 25వ తేదీలలో కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరులో గల జైన్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ ఆల్ ఇండియా యూనివర్సిటీ స్విమ్మింగ్ పోటీలలో వరల్డ్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను టోర్నమెంట్ నిర్వాహకులు జైన్ యూనివర్సిటీ వారు ప్రకటించారు. అందులో మన తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక కళింగ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ యూనివర్సిటీ భువనేశ్వర్ ఒడిస్సా రాష్ట్రం తరఫున పాల్గొని 50 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్ పోటీలో ఆల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించి మన దేశం తరఫున వరల్డ్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ - 2025 పోటీలకు మిట్టపల్లి రిత్విక ఎంపికైనట్లు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలు జర్మనీ దేశంలోని బెర్లిన్ నగరంలో జూలై 16వ నుంచి 27 వరకు జరగనున్నాయి. వరల్డ్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ - 2025 ప్రపంచ దేశాల యూనివర్సిటీ క్రీడాకారిణిలతో మన దేశం తరఫున మిట్టపల్లి రిత్విక తలపడనుంది. ఈ ప్రపంచ దేశాల యూనివర్సిటీ ఛాంపియన్షిప్ - 2025 సిమ్మింగ్ పోటీలకు ఎంపికైన మిట్టపల్లి రిత్వికను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి ఉమేష్, ఉపాధ్యక్షుడు జి. మైపాల్ రెడ్డి, జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గడిల శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు కర్ణాటక శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ముత్యాల శ్రీనివాస్, రాగిణి తదితరులు అభినందించారు

## పెద్ద గుజ్జుల్ తాండలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని పెద్ద గుజ్జుల్ తాండలో పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్య సిబ్బంది తెలిపారు . ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ... పశువులు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని పశువు పాలకుల కు సూచించారు.ఈ కార్యక్రమం లోసురేష్లు మట్ట రెడ్డి, గంగాధర్,గోపాల మిత్ర రాములు, రమేష్ ప్రసాద్, శివాజీ పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంప్‌ను ఏకరూప దుస్తుల తయారీ కేంద్రంను సందర్శన

### మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి





గాంధారి మండల కేంద్రంలో మంగళవారం గాంధారి జె.డ్పి.హెచ్. ఎస్ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ఏక రూప దుస్తుల తయారీ కేంద్రంను మండల విద్య శాఖ అధికారి శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల తో మాట్లాడుతూ.. పిల్లలు ఉత్సాహంగా ఆటలలో పాల్గొనాలని, ఆసక్తిగా abacus నేర్చుకోవాలని సూచించారు.ఏ విధంగా పిల్లలకు abacus ఉపయోగపడుతుందో పిల్లల కు తెలియజేసారు.అలాగే మండల కేంద్రం లో ఐకేపీ ఆధ్వర్యంలో తయారవుతున్న ఏక రూప దుస్తుల కేంద్రాన్ని సందర్శించి,ఇప్పటి వరకు 25% ఏక రూప దుస్తుల తయారి అయిందని ఏ పీ ఎం గంగారాజు, ఎంఈఓ శ్రీహరి తెలిపారు.

## బ్రాహ్మణ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి




గాంధారి మండలంలోని బ్రాహ్మణ పల్లిలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి మురళి ఆధ్వర్యం లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించడం జరిగిందని మండల ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతరం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బంది కి మీటింగ్ నిర్వహించమని తెలిపారు . శానిటేషన్, త్రాగునీరు, నర్సరీలు లేబర్ టర్నోవర్ అంశాల పైన మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి మురళి , ఎంపిడిఓ రాజేశ్వర్, ఎం పి ఓ లక్ష్మి నారాయణ, ఏపీఓ శృతి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగింది



## గురువు చంద్రబాబు, విశ్వ గురు మోడీ డైరెక్షన్ లో రేవంత్ యాక్షన్


- ఆయనది టీడీపీ వారసత్వం, బీజేపీ జవసత్వం
- తెలంగాణను అస్థిరపర్చే కుట్రలో భాగమే రేవంత్ దివాలా కామెంట్
- కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.3.17లక్షల కోట్లే
- రూ. 7లక్షల కోట్లు అని కాంగ్రెస్ దుష్ప్రచారం
- అప్పుడు పరుగులు పెట్టిన పథకాలు ఇప్పుడెందుకు పడకేశాయి...?
- ఇది మీ చేతకాని పాలనకు పరాకాష్ట కాదా..?
- భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గురువు చంద్రబాబు, విశ్వ గురు మోడీ డైరెక్షన్ లో రేవంత్ యాక్షన్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డిది టీడీపీ వారసత్వం, బీజేపీ జవసత్వం అని ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.తెలంగాణను అస్థిరపర్చే కుట్రలో భాగమే రేవంత్ రాష్ట్రం ఆర్థికంగా "దివాలా" తీసిందని తప్పుడు కామెంట్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను ఒక ప్లాన్ ప్రకారమే డ్యామేజ్ చేస్తున్నారని, రేవంత్ ది పచ్చని తెలంగాణను ఈటు బుచ్చే దుష్టపన్నాగమని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. హైదరాబాద్ కొచ్చే పెట్టుబడులు అమరావతికి మళ్లించేందుకు చంద్రబాబు రేవంత్ ద్వారా స్కెచ్ వేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.17 లక్షల కోట్లు మాత్రమేనని ఆయన తెలిపారు. కానీ తన పదేండ్ల కాలంలో కేసీఆర్ రూ. 7 లక్షల కోట్లు అప్పు చేశారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ రూ.3.17 లక్షలకోట్ల అప్పు చేసి తెలంగాణను పునర్నిర్మించారన్నది జగమెరిగిన సత్యం అని జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు.జీఎస్డీపీలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపు పాలనతో సంపద పెంచి ప్రజలకు పంచిపెట్టారని ఆయన గుర్తు చేస్తూ ఇవన్నీ రిజర్వ్ బ్యాంక్ నివేదికలో పొందుపర్చిన అక్షర సత్యాలని తెలిపారు.సమైక్య పాలన వారసత్వంగా వచ్చిన రుణం రూ.72,658 కోట్లు కాగా తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ హయాంలో రూ.3 లక్షలకోట్లు కలిపి మొత్తం రూ. 3.87 లక్షల కోట్ల రుణంతో మూడు రెట్లు అంటే రూ.30 లక్షల కోట్లకు పైగా సంపద సృష్టించిన ఘనత కేసీఆర్ సర్కార్‌దని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో గణనీయంగా పెరిగిన తెలంగాణ ఆదాయం వల్లఅన్ని రంగాలు బలోపేతమై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని ఆయన చెప్పారు. అదే అధికారులు, అదే యంత్రాంగం అని, ప్రభుత్వం మారగానే ఆదాయాలు ఎందుకు పాతాళంలోకి పడిపోయాయని ఆయన నిలదీశారు. కేసీఆర్ పాలనలో పెరిగిన ఆదాయాలు మీ ప్రభుత్వం రాగానే ఎందుకు తగ్గాయి..? అప్పుడు పరుగులు పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇప్పుడెందుకు పడకేశాయి. ఇది మీ చేతకాని పాలనకు పరాకాష్ట కాదా అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పదహారు నెలల కాలంలోనే ఏడాదిలోనే రూ.లక్ష కోట్లకు పైగా అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కకొత్త ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, తట్టెడు మట్టి ఇటు తీసి అటు పోసిన దాఖలాలు లేవని, ఒక్క కొత్త సంక్షేమ పథకం అమలు చేసిన పాపానపోలేదని ఆయన విమర్శించారు. ఆ లక్ష కోట్ల అప్పులు ఏమయ్యాయి..? ఏ ఒక్క వర్గం ప్రజల కన్నీటినైనా తుడిచారా..? తెచ్చిన అప్పులు ముఖ్యమంత్రి, మంత్రుల దుబారా ఖర్చులకే సరిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసారు. డిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడంలో, విదేశీ విహారాల్లో సీఎం రేవంత్ మునిగితేలుతున్నారు. హెలీక్యాప్టర్ లేకుండా మంత్రులు అడుగుదీసి అడు గేయడం లేదు. అందాలపోటీల పేరుతో కోట్లు తగలేస్తున్నారు అని ఆయన దుయ్యబట్టారు. తప్పులు చేసేవారికి అప్పులెవరిస్తారని ప్రశ్నించారు. "మీ మంత్రులు, అధికారులు చెప్పులెత్తుకెళ్లే దొంగలా..? ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా..?ఇది ఆర్థిక మంత్రి భట్టిని వట్టి విక్రమార్కుడిని చేసే యత్నంలా ఉంది. ఎన్నికల హామీలకు శాశ్వత సమాధి చేసింర్రు. అధికారం కోసం ఎన్నికల సమయంలో ఉద్యోగులను ఉసిగొల్పి ఇప్పుడు కసి తీర్చు కుంటారా.? ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం ప్రగతి..? మిమ్మల్ని నమ్మిన ప్రజల గతి అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ది గోబెల్స్ వారసత్వం, విదేశీ పౌరసత్వమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ను స్థాపించిన ఇంగ్లాండ్ కు చెందిన అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ నుంచి ఇటలీ కి చెందిన సోనియా మ్యామ్ వరకూ ఆ పార్టీ అబద్దాల డంప్, అవినీతి కంపు అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ది అధికార యావ, అవినీతి తోవ అని ఆయన ఆయన ధ్వజమెత్తారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర భవితవ్యమని, దుష్టకాంగ్రెస్ ను తరిమికొట్టడమే ప్రజల కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి మసిబూసి అప్పును భూతద్దంలో చూపిస్తున్న కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాల పాలన సాగనివ్వమని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు సత్తా చాటాలి




### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ బోధన్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఎడపల్లి మండలంలోని సాటాపూర్ గేటు వద్ద గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సమావేశానికి బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్, సాలూర తదితర మండలాల కార్యకర్తలు,నాయకులు హాజరయ్యారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని వారికే సముచితస్థానం కల్పిస్తామన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ కమిటీ కార్యవర్గాల ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని,ఆయా పదవులకు 2017కు ముందునుండి పార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తున్న వారికే అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు,గత పాలకుల వల్ల రాష్ట్రం అప్పుల పాలయిందని,అంతేకాకుండా బీడు భూములకు సైతం రైతు బంధులు వేసి రాష్ట్రానికి మరింత భారం వేశారని అన్నారు.తమ ప్రభుత్వం హయాంలో పంట పండే భూములకే రైతు బందు ఇస్తున్నామన్నారు.భూ సమస్యలను ప్రక్షాళన చేయడానికే ధరణి స్థానంలో భూ భారతి తీసుకువచ్చామని దీంతో రైతులకున్న సమస్యలన్నీ తీరుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతానికి కృషి చేస్తు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు,దీనివల్ల పదవతరగతి,ఇంటర్ లో అనూహ్య ఫలితాలు సాధించడం జరిగిందని పేర్కొన్నారు.గత పాలకులు ఇచ్చిన వాగ్దానాలు ఇవ్వలేదని,ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని, ఒక్కో నియోజకవర్గంకు 3500ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని లిస్ట్ లో పేర్లు వచ్చిన వారే నిర్మాణాలు ప్రారంభించాలని, వారికి మాత్రమే బిల్లులు మంజూరు అవుతాయాని తెలిపారు.అంతేకాకుండా 600చదరపు అడుగుల్లోనే ఇండ్ల నిర్మాణం చేపట్టే వారే అర్హులు అని అన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.అనంతరం ఎమ్మెల్సీని, ఇంచార్జి కొ ఆర్డినేటర్ తిరుపతిలను స్థానిక నాయకులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంధాలయం చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,తిరుపతి,పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, ఆయామండలాల పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
07-05-2025


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్, మాక్లూర్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా



చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, ఐకేపీ డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

## నూతన శివాలయంలో అగ్నిప్రతిష్ఠ హారతి .గోపూజ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



మాక్లూర్ కేంద్రంలో, నూతనంగా నిర్మించిన శివాలయంలో శ్రీ గణపతి, అన్న పూర్ణ సమేత, శివలింగ, నంది, నాగ దేవత విగ్రహ ప్రతి ష్టాపన, మహో త్సవాల సందర్భముగా పండితులు మంగళ వారం అగ్నిప్రతిష్ట హారతి, చేశారు. గోపూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మంగళవారం ఉదయం 7 గంటలకు యాగశాల ప్రవేశము, అఖండ దీపా రాధన, బృజ రోహనము, శ్రీ గణపతి పూజ గోపూజ, అంకురార్పణం నంది సమారాధన, స్వస్తి పూన్యవచనం, పంచాంగవ్య ప్రసన్న ఋత్వి కారణము, ప్రధాన కల్చస్థాపన, మండపారాధన అగ్ని ప్రతిష్ట హారతి, ఉదయం 10 గంటలకు విగ్రహ ఊరేగింపుయాత్ర, జలాధివాసం, అలాగే సాయంత్రం ఐదు గంటలకు ఆవాహిత దేవత అవనం హారతి, తీర్థప్రసాధన వితరణ భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలాన్ని శ్రీ నరసింహుల సురేష్ శాస్త్రి పంతులు బృందం, జంగం మహాదేవ్ స్వామి, శివశ్రీ యోగేష్ స్వామి, శివస్వామి, వికాస్ స్వామి, పృద్విస్వామి వేద మంత్రాలచె నిర్వహించారు ఈ కార్యక్రమంలో , మహేశ్వరీకమిటి సభ్యులు, మహిళలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### నోడల్ అధికారి షేక్ సలాం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని మంగళవారం ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ.. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆఫ్లైన్ ఆన్లైన్ తరగతులను నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు ఉప్పరి లక్ష్మి- కాశీనాథ్ వారి ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి మూల విరట్టుకు జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి ,అందంగా అలంకరించి ,ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు, ఇచ్చారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన మహోత్సవం చేపట్టారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ ,రాత్రికి భజన, చేపట్టారు. అన్న ప్రసాద వితరణ దాతకు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయం గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం, ప్రతినిధులు బాసం కాశీనాథ్, శ్రీనివాస్, కోటగిరి రవికుమార్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా పఠాన్ అంజాత్ ఖాన్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాతబాలకృష్ణ అన్న అధ్వర్యంలో మంగళవారం నాడు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ,మాజీ శాసనసభ్యులు, ఏనుగు రవీందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు, మాజీ ఎంపిటిసి పఠాన్ అంజాద్ ఖాన్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఉన్నారు.

## గండివేట్ లో చిన్నారులకు కంటి వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని గండివేట్, తాండ లో మంగళవారం రోజు అంగన్వాడి కేంద్రంలో 142 మంది చిన్నారులకు కంటి వైద్య శిబిరం నిర్వహించి నట్లు ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరి కిషన్ తెలిపారు. ఈ సందర్బంగా మాట్లా డుతూ.. చిన్నారు లకు కంటి వైద్య శిబిరం నిర్వహించి దృష్టి సమస్యలు ఉన్న పిల్లలను గుర్తిస్తునట్లు పేర్కొన్నారు.మెల్ల కన్ను సమస్యలు ఉన్న పిల్లలను సరోజినీదేవి కంటి ఆసుపత్రికి సిఫారసు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్,పిల్లలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు బిఎల్ టీయూ సమ్మె నోటీస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్కు సమ్మె నోటిస్ ఇచ్చినట్లు బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్ తెలిపారు.తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక వర్గానికి కనీస వేతనం రూ.30 వేలు, ఈపిఎఫ్ పెన్షన్ రూ.15 వేలలు అమలు చేయాలని,కార్మికులపై పని భారం తగ్గించి పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె చేయాలని బహుజన కార్మిక వర్గాన్ని కోరారు.మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూని యన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్,వాటర్ సెక్షన్ అధ్యక్షుడు కొమ్ము రాహుల్, జిల్లా నాయకులు ఆర్.మురళి,డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు నవీన్లు పాల్గొన్నారు.



## భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం బుస్సాపూర్, మెండోరా గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మెండోరా మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెంవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెండోరా తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లిలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ భద్రత సూచనలు పాటించాలని, విద్యుత్ శాఖలో పనిచేసే సిబ్బంది తమ విధి నిర్వహణలో ప్రమాదాలు జరగకుండా ముందే జాగ్రత్త పడాలని విద్యుత్ డీఈ ముక్తార్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏడిఈ ప్రభాకర్ అధ్యక్షతన విద్యుత్ సిబ్బంది,వినియోగ దారులతో కలిసి విద్యుత్ భద్రత వారోత్సవాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ... విద్యుత్ పోల్స్ ఎక్కి పనులు చేసే సిబ్బంది ప్రమాదాలు ఎందుకు జరుగుతాయో ముందు తెలుసుకోవాలన్నారు. ఏ ఫీడర్ మీద పనిచేస్తున్నారో అవగాహన ఉండాలన్నారు. విద్యుత్ను ఆదా చేయడంతో పాటు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించా లన్నారు.వర్షాకాలంలో ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాల వలన తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగి పడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు.పంట పొలా ల్లో కరెంట్ వైర్లు తెగిపడినప్పుడు సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యుత్ సిబ్బంది, ప్రజలతో సమన్వయముతో కలిసి పనిచేయాలని అన్నారు.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అధికారుల దృష్టికి తీసుకొస్తే కొంత మేరకైనా నష్ట నివారణకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈలు, సబ్ ఇంజనీర్లు, లైన్ మెన్లు లైన్ ఇన్స్పెక్టర్ లు, జూనియర్ లైన్ మెన్లు వినియోగదారులు తదితరులు ఉన్నారు.

## హుంస గ్రామంలో బుద్ధ విగ్రహ ప్రతిష్ఠ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలురా మండలం హుంసా గ్రామంలో ఈ నెల 12న గౌతమ బుద్ధుడి విగ్రహ ప్రతిష్టాపన చేపడుతున్నారు. త్వరలో నిర్వహించే ఈ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి హాజరు కలవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గంగా శంకర్, నరేందర్ రెడ్డి,నాగేశ్వరరావు,చీలశంకర్,శంకర్, హనుమంతు ,రమేష్ ,గౌతమ్, పీరాజి, వీరప్ప మహారాజ్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## టీజీఆర్జేసీ సెట్ హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



తెలంగాణ గురుకుల జూనియర్ కళశాలలో ప్రవేశం కొరకు నిర్వహించు టీజీఆర్జేసీ సెట్ -2025 పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్ అందుబాటులో ఉన్నాయని, ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసిన విద్యార్థులు టీజీఆర్జేసీ వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని టీజీఆర్జేసీ సెట్-2025 కో ఆర్డినేటర్ గంగాశంకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.పరీక్ష 10తేదీన నిర్వహించ బడునని,టీజీఆర్జేసీ సెట్ పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 31పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, తెలిపారు.పరీక్షకు హాజరగు విద్యార్థులు పరీక్షకు ముందు రోజే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష రోజు ఎలాంటి గందరగోళ పరిస్థితులు నెలకొనకుండా చేరుకునుటకు తగు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## చీఫ్ సెక్రటరీని కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర నాయకులు



### పాల్గొన్న జిల్లా జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అత్యవసర కమిటీ చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ను తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో కలిశారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కూడిన అత్యవసర కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నాయకులతో ఉద్యోగుల సమస్యలపై చర్చించి ఏడు రోజుల్లోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఈ అత్యవసర కమిటీ చైర్పర్సన్ గా వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ను రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్యవసర కమిటీ చైర్పర్సన్ నవీన్ మిట్టల్ బుధవారం సాయంత్రం 4 గంటలకు చర్చలకు రావాల్సిందిగా ఆహ్వానించినట్లు ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధిగా జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యతో పాటు సామాజిక అంశాల పై కూడా అవగాహన పెంపొందించుకోవలని క్రిసెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్ నజీర్ అలీ అన్నారు. మంగళ వారం సిటీఎస్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్స హించడానికి ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పది తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
07-05-2025


# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు..

- అన్యాయం జరిగిన నరేష్ అనే కార్మికునికి అండగా
- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎస్వి ఎస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియా షాపూర్ నగర్" కంపెనీ లో నరేష్ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం నరేష్ అనే కార్మికునికి కు గత మార్చి నెల మొత్తం అమౌంట్ అలాగే ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది... మార్చ్ నెల మొత్తం ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.

వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలు దేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు నరేష్ కు రావాల్సిన మార్చ్ ఒక నెల15 రోజుల నెల వేత్తనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు నరేష్ మాట్లాడుతూ, కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పెద్ద నిర్మాణ పనులకు టిప్పర్ల ద్వారా ఇసుక అనుమతి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామా రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పెద్ద నిర్మాణ పనులకు బీర్కూరు,బిచ్కుంద మండలాల ఇసుక పాయింట్ల నుండి టిప్పర్ ల ద్వారా ఇసుక రవాణా కొరకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సిఫార్సుల మేరకు అనుమతించడం జరుగుతుంది.ఇట్టి అనుమతి పత్రాలలో సంబంధిత టిప్పర్ ల నెంబర్లు నమోదు చేయడం జరుగుతుంది . అట్టి టిప్పర్ ల పై సంబంధిత పనికి సంబంధించిన ఫ్లెక్సీప్రదర్శించడంతప్పనిసరి.మంజీరా నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఒక పాయింట్ వద్ద నిలువ చేసి తర్వాత టిప్పర్ లలో నింపి పంపడం జరుగుతుంది.టిప్పర్ ల నెంబర్లలో తేడా గానీ ,ఫ్లెక్సీలు లేకపోయినా గానీ,ఇతర ఎటువంటి సమస్య ఉన్న సబ్ కలెక్టర్ దృష్టికి తేవలసిందిగా సంబంధిత అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## నర్సింగ్ కళాశాల విద్యార్థులకు డయల్ 100, షీ టీం అవగాహన సదస్సు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ షీ టీం కానిస్టేబుల్స్ అయినా అనిల్ కుమార్ ప్రియాంక బాన్సువాడ నర్సింగ్ కళాశాల లో మంగళవారం విద్యార్థినిలకు డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించి అత్యవసర పరిస్థితులలో 100 కి కాల్ చేయాలని ,కాలేజ్ వద్ద గాని బస్టాండ్ల వద్ద గాని, బంధువుల వల్ల గాని, అసభ్యకరమైన ప్రవర్తన ఎదుర్కొన్నట్లయితే కామారెడ్డి షీ టీం నంబర్ 8712686094 కి కాల్ చేసి తెలిపితే దరఖాస్తు దారిని వివరాలు గోప్యంగా ఉంచి తగు చట్టరీత్యా చర్య తీసుకుంటామని తెలిపారు. సైబర్ నేరాల గూర్చి అవగాహన కల్పించి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 అని తెలిపరు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ జడ్పీ చైర్మన్ పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం జగన్నాథపురం మాజీ సర్పంచ్ కోలేటి సూర్యప్రకాష్ రావు భార్య, కుమారుడికి ఇటీవల ఆక్సిడెంట్ జరగగా వారిని మండల పార్టీ నాయకులతో కలిసి పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు .

## నేడు కల్తీకల్లుపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని నాలుగు ప్రధాన గ్రామాల్లో నేడు కల్తీ కల్లు, సమాజంలో కల్తీ కల్లు ప్రభావంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో నోడల్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిం చబోయే ఈ అవగాహనా కార్యక్రమంకు జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ మేరకు ఎడపల్లి గ్రామంలో ఉదయం8 గంటలకు, మంగళ్పహాడ్ గ్రామంలో 10గంటలకు, కుర్నపల్లిలో సాయంత్రం 3:30 గంటలకు అలాగే జానకంపేట్ గ్రామంలో 5గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను విజవంతం చేయాలని కోరారు.

## అనుమతుల పేరిట అక్రమ ఇసుక రవాణా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో అనుమతుల పేరిట అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. సిసి రోడ్లు, ప్రభుత్వ పనుల పేరిట వే బిల్లులు చూపిస్తూ, ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ, ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఓ వ్యక్తి సిసి రోడ్ల పనుల కొరకు అని వే బిల్లులు తీసుకొని రుద్రూర్ గ్రామంలో ఓ ఇంటి నిర్మాణానికి అక్రమ ఇసుకను డంపింగ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు

**సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తుందని సహకార పరపతి సంఘం డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్ అన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిన్నమండవ గ్రామంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని సొసైటీ సీఈవో యలమూడి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు.ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.నాగులవంచ సహకార పరపతి సంఘం ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకాశిమాల ప్రకాశం, బండి కృష్ణ, మోర్ల లక్ష్మణ్, దోకుపర్తి రామారావు, పర్చగాని వెంకటి,కాశిమాల వెంకటి,రాచకొండ వీరయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

వర్ధన్నపేట,06మే,టైమ్స్ ఆఫ్ వార్త:





విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణను అలవర్చుకొని చదువుతో పాటు, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద కోరారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామ్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ లతో కలిసి సందర్శించారు. వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చెస్ ఆడుతుంటే వారితో ముచ్చటించారు. కట్ర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసిన యోగా ఆసనాలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా క్రమశిక్షణను అలవర్చుకొని చదువుతోపాటు, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగు పరుచుకోవాలని సూచించారు. డాన్స్, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథమెటిక్స్ స్కిల్స్, ఆర్ట్ క్రాఫ్ట్, జీవన నైపుణ్యాలలో మేలుకువలు ఎంతో అవసరం అన్నారు. ప్రతి విద్యార్థిలో అనేక నైపుణ్యాలు దాగి ఉంటాయని, వాటిని వెలికి తీసినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, పర్వత రమణారావు, బరిగల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో,పశువులకు పశువైద్యలు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిత్వహించి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధి డాక్టర్ కిరణ్ దేశపాండే మాట్లాడుతూ పశు వైద్య, పశువర్ధక శాఖ ఆధ్వర్యములో పశువుల ఈ టీకాలకార్యక్రమం నిర్వహిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయముతో నిర్వహించే ఈ గాలికుంటు నివారణ టీకాలను, పశువులు కలిగిన ప్రతి పాడి రైతు వినియోగించుకోవాలన్నారు. పశువులు పునరోత్పత్తి సామర్థ్యం తగ్గకుండా చూడాలని, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ తో పాటు, టీ వినిత వి ఎల్ వో. ఆర్ కళ్యాణి జె వి ఓ, అహ్మద్ పాషా వి ఏ, గంగాధర్, శ్యామల, పుష్ప, గోపాల మిత్రులు, సుదీర్, బేగ్,పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్ ను మీసేవ ద్వారా, టీ యాప్ ద్వారా సమర్పించినా కూడా నిజామాబాద్ జిల్లాలో దాదాపు 753 మందికి ఏప్రిల్ నెల పెన్షన్ ను చెల్లించబడలేదని, తక్షణమే వారికి పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ, తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ట్రెజరరీ డిప్యూటీ డైరెక్టర్ దశరత్ కు వినతి పత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు, డివిజన్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు, జిల్లా కోశాధికారి ఈ.వి.యల్. నారాయణ తెలిపారు. పెన్షన్ రాని వారు తక్షణమే సంబంధిత ఎస్.టి.ఓ కార్యాలయాలకు 7799934018 లేదా 9912994202 నంబర్లకు వీడియోకాల్ చేసి పి.పి.ఓ.ఐ.డిని తెలిపి లైవ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలని, లేదా సంబంధిత ఎస్ టి ఓ కార్యాలయాలకు ప్రత్యక్షంగా వెళ్లి అప్డేట్ చేసుకోవాలని సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ లోపుగా పెన్షన్ రానటువంటి వారికి పెన్షన్ చెల్లించేందుకు చర్యలు చేపడతానని సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. జిల్లా ట్రెజరరీ అధికారిని కలిసిన వారిలో జిల్లా నాయకులు లావు వీరయ్య, హమీరుద్దీన్, లక్ష్మీనారాయణ, మాణిక్యం, యగ్నేష్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల హక్కులు, పని భద్రత కోసం పోరాడుదాం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139వ మే డే వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ నగరంలో ద్వారకానగర్ గుడిసేవాసుల కాలనీలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం, ఇంటి పని వారాల సంఘం ఆద్వర్యంలో ఇఫ్ట్ జెండాను బి ఓ సి రాష్ట్ర నాయకులు నర్సింగ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచటం యాజమాన్యాలు ఇవ్వడం లేదని, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, పని భద్రత లేని పరిస్థితి ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు పని భద్రత కల్పించాలని, శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, కార్మికులకు పక్కా ఇండ్లు ఉచితంగా నిర్మించాలని, ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతి పథకాన్ని పేదలకు అమలు చేయాలని అన్నారు, 12 గంటల పని విధానాలకు వ్యతిరేకంగా, పక్క ఇండ్ల పట్టాల కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం - ఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, ఇఫ్ట్ నగర కార్యదర్శి శివకుమార్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి వై ఎల్ భాస్కర్, ఇఫ్టు నాయకులు నాతన్, శంకర్, కాలనీవాసులు శాంతమ్మ, అశోక్, చంద్ర శేఖర్, రాజేందర్, ఉదయ్, మారుతి, యాదమ్మ, మల్లమ్మ, లక్ష్మి తదితదిరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ మెడల్ విన్నర్స్‌కు అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన జిల్లా విజేతలను నిజామాబాద్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం అభినందించారు. తెలంగాణ మెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లాలోని హిమాయత్ సాగర్ లో అండర్ 17 రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో జరిగాయి. ఇందులో నిజాంబాద్ జిల్లా క్రీడాకారులు 1 గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా నిజాంబాద్ జిల్లా రెజిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పథకాలు సాధించిన వారిలో బి. సోనియా 40 కేజీ గోల్డ్ మెడల్, బి. రోజా 43 కేజీ సిల్వర్ మెడల్, డి. స్రవంతి 53 కేజీ సిల్వర్ మెడల్, బి. ప్రవీణ్ 48 కేజీ సిల్వర్ మెడల్ సాధించారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ముఖ్యమంత్రి ఆవేదనని ఉద్యోగ సంఘాలు,ప్రజలు గ్రహించాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్). ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కొత్త కుట్రలు..అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు.. తరువాత రైతులను రెచ్చగొట్టారు..పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు..కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను..ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు.ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తామూ స్ట్రైక్ కు వెళతాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్యం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు..వాస్తవాలు లెక్కలు.. ఆదాయం ముందు పెట్టి మీరే నిర్ణయించండి..నేను ఏ పథకం ఆపాలి..మీరే చెప్పండి..మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు.. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే దైర్యం ఎన్నడు ఉద్యోగసంఘ లు చేయలేదు.. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు..జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు..ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు..ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి..వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు..ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి..ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి..ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి.. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు..?ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా..?వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి..గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి ని దూషించిన తీరు..రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది..ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు..పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి గారిని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్.. కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్..సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం..కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు. కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వర్ధన్నపేట,మే 06,టైమ్స్ ఆఫ్ వార్త:

మండలంలోని ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 2009-10 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు 15 ఏళ్ల తర్వాత గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులతో పెన వేసుకున్న తమ అనుబంధాన్ని తీపి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. 15 సంవత్సరాల నాటి మధురస్మృతులను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి ఆత్మీయ సమ్మేళనం వేదికగా అప్పటి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్దులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు, కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు. దీంతో పాఠశాల ఆవరణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో అదనంగా మూడు కోర్టులు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లాలో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆప్ సెకండ్ క్లాస్ మూడు కోర్టులు మంజూరు అయ్యాయి. ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుందలో ఈ మూడు కోర్టులు మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పై మూడు కేంద్రాల్లో ఒక్కో కోర్టు ఉన్నప్పటికీ, కొత్త కోర్టులు మంజూరుతో ఇకనుండి రెండు కోర్టులు ఉంటాయి. ఇద్దరు న్యాయమూర్తులు ఉంటారు. కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## వర్ధన్నపేటలో డిఆర్డిఓ సుడిగాలి పర్యటన




### స్నేహ సంఘాలు, ఈజీఎస్ పనులను పరిశీలించిన డిఆర్డిఓ

వర్ధన్నపేట,మే 6,టైమ్స్ ఆఫ్ వార్త:

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ బాలిక సంఘాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లాలోని రాయపర్తి వర్ధన్నపేట మండలాల్లో అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో పాటు నాన్ ఫామ్ డిపిఎం భవాని తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా రాయపర్తి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు చేయడానికి సందర్శించి అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని కట్రాల, కుమ్మరిగూడెం, ఇల్లంద గ్రామాలను అకస్మికంగా తనిఖీ చేసి, సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాలు సమావేశాల్లో పాల్గొని కిశోర బాలికలకు పలు సూచనలు చేశారు. స్నేహ సంఘాల బాలికలు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ పథకం ద్వారా చేపట్టిన పౌల్ట్రీ ఫాన్స్, కొబ్బరి తోటలు, కాంపౌండ్ వివిధ పనులను పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. స్నేహ సంఘాల సమావేశాలను నిర్దేశించిన షెడ్యూల్ సమ్మర్ క్యాలెండర్ ప్రకారం వారానికి రెండు రోజులు (మంగళ, శుక్రవారం) తప్పనిసరిగా సమావేశాలను ఏర్పాటు చేసి సెషన్ వారీగా నిర్ణయించిన అంశాలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత గ్రామైక్య సంఘాల పై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాను పైలట్గా తీసుకొని వచ్చిన ఫలితాలు ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా స్నేహ సంఘాల సమావేశాలకు తగిన షెడ్యూల్ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. స్నేహ సంఘాల నిర్వహణలో గ్రామైక్య సంఘాల వివోఏలు అలసత్వం వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలు డిఆర్డిఓ కౌసల్య దేవి వెంట సెర్ప్ అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి, డిపిఎం భవాని, ఏపిఎం వేణు, ఏపీవో నాగేశ్వరరావు, ఈసీ రాజు, ఎస్విఈపి ఏపిఎం అశోక్, సిఆర్పి మహబూబా, వివో ప్రతినిధులు మోడెం కవిత, ఇల్లంద, కట్ర్యాల, కుమ్మరిగూడెం గ్రామాల వివోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆకుల స్రవంతి, రమ, మంజుల, స్వప్న, రజిత, స్నేహ సంఘాల బాలికలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి చింతకాని మండల అధ్యక్షుడుగా పిల్లి శ్రీనివాసరావు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసా, జిల్లాఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు ఉత్తర్వులు మేరకు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పిల్లి శ్రీనివాసరావుని చింతకాని మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా నియమిస్తూ జారీ చేసిన లేఖను చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అందజేసినారు. ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నన్ను ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కి, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులకు కొత్త సీతారాములు కి , అంబటి వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను, కలుపుకొని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తానని, కార్మికుల ప్రతి అవసరానికి తీర్చడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలోఐ ఎన్ టి యు సి నాయకులు బల్లెం శ్రీనివాస రావు బల్లెం రాము బల్లెం నాగరాజు ముక్క ఆంజనేయులు, పిల్లి ఉపేందర్, జంగం వెంకటేశ్వర్లు, బల్లెం కొండలరావు ఆమిడాల రామారావు. తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన అకిరానందన్‌ను అభినందించిన డిపో మేనేజర్ హరి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి డిపో కు చెందిన ఉద్యోగి బి.మోహన్, ఈ 213793 కండక్టర్ కుమారుడు బానోత్ అకిరా నందన్ మోరాకో దేశం లో జరిగిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ 400 మీటర్ల పరుగు పందెం లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. ఈ విజయం కూకట్పల్లి డిపో కీ ఆర్టీసీ కీ ఎంతో గర్వ కారణం.ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత , వారిని అభినందించడం జరిగింది.

## కూకట్ పల్లి పిఎస్ పరిధిలో వ్యక్తి మిస్సింగ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి వెంకట్రావు నగర్ లో నివాసం ఉండే కొల్ల చెంచా రావు (63) రిటైర్డ్ ఉద్యోగి మంగళవారం రోజు లాగే వెంకట రావు నగర్ కాలనీలోని పార్కు లో వాకింగ్ కి వెళ్ళి మళ్ళీ తిరిగి రాలేదు. చుట్టూ పక్కల, తెలిసిన వాళ్ళని అడిగిన ఆచూకీ తెలియక పోవడంతో కొల్ల.చెంచా రావు కోడలు గీతిక సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## యువత రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో మూసాపేట్ అంబేద్కర్ నగర్ కు చెందిన పాతపల్లి శివకుమార్ 59 కేజీల కేటగిరిలో మొదటి బహుమతి, అలాగే రమేష్ యాదవ్ 66 కేజీల విభాగంలో రెండవ బహుమతి ప్రదీప్ యాదవ్ 115 కేజీలు బెంచి ప్రెస్ లో సిల్వర్ మెడల్ సాధించారు ..ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వారిద్దరిని సన్మానించి అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన చాలామంది యువత రాష్ట్ర స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో విజయం సాధించడం ఎంతో ఆనందించదగ్గ విజయమని.. తల్లితండ్రులు కూడా క్రీడల పట్ల ప్రోత్సహిస్తే వారు మరిన్ని విజయాలు సాధిస్తారని.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంచే అత్యుత్తమ సాధనాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ అధ్యక్షులు పాతపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలపై అధికారులతో కలిసి పాదయాత్ర

### కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని కమల ప్రసన్న నగర్ కాలనీలో జిహెచ్ఎంసి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..కార్పొరేటర్ మాట్లాడుతూ కమల ప్రసన్న నగర్ రోడ్ నెంబర్ 12 , 13 లలో సివరేజ్ లైన్ లో చిన్నవిగా ఉండడం తరచుగా వారానికి ఒకసారి మురుగునీరు రోడ్డుపైకి రావడం మాన్యువల్స్ క్లీన్ చేయడం జరుగుతున్నందున కొత్తగా వన్ ఫీట్ లైను వేయవలసి ఉన్నది కావున మంజూరు చేయించి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ తో మాట్లాడి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా వేయించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్, ఎస్ బి మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి నిఖిల్, కాలనీ అధ్యక్షులు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలం గౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
07-05-2025


# చత్తీస్ గడ్ లిక్కర్ స్కామ్‌లో ఈడీని కడిగేసిన సుప్రీంకోర్టు

- ఆధారాలు లేకుండా అనుమానాలతో బలహీనమైన ప్రాథమిక ఆధారాలతో అరెస్టులు
- రాజ్యాంగం ప్రతిపాదించిన వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని సుప్రీం కోర్ట్ అభిప్రాయం

టైమ్స్ ఆఫ్ వార్త : ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయ్



చత్తీస్ గడ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నమోదు చేసిన కేసులో విచారిస్తూసుప్రీంకోర్టు ఈడీ పై ఆగ్రహం వ్యక్తంచేసింది. కారణాలను లోతుగా పరిశీలించకుండా, ఆధారాలు లేని అరెస్టులుపై మండిపడింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పనితీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఈడీ విచారణ పద్ధతులపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నయన్నది. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాం కేసుతో పాటు పలు ఇతర కేసులలో ఈడీ తీరును గమనించిన సుప్రీంకోర్టు, రాజ్యాంగ నియమించబడ్డ ఈడి వ్యవహార శైలి ఒక అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు ఈడీ పై ఆగ్రహం వ్యక్తం చేయడానికి గల కారణాలను లోతుగా పరిశీలిస్తే.. ఈడీ అనేక సందర్భాల్లో పక్కా ఆధారాలు చూపకుండానే వ్యక్తులను అరెస్టు చేస్తోందని సుప్రీంకోర్టు పదేపదే గతంలో ప్రస్తావించిందని వివరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎమ్ఎల్ఏ) కింద అరెస్ట్ చేయడానికి నిర్దిష్ట కారణాలు, బలమైన ఆధారాలు ఉండాలని న్యాయస్థానం మరో మారు స్పష్టం చేసింది. కేవలం అనుమానాలతో లేదా బలహీనమైన ప్రాథమిక ఆధారాలతో అరెస్టులు చేయడం రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని కోర్టు అభిప్రాయపడింది ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాం కేసులో ఈడీ ఒక్క రూపాయి కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆధారాలు చూపలేదని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం ఈడీ వాదనలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతోంది. ఒక భారీ ఆర్థిక నేరంగా చిత్రీకరించబడుతున్న కేసులో నేరానికి సంబంధించిన కీలకమైన "ప్రొసీడ్స్ ఆఫ్ క్రైం ను గుర్తించడంలో ఈడీ విఫలమైందని కోర్టు పరోక్షంగా విమర్శించింది. ఈడీ తప్పుడు కేసులు పెడుతోందని, అరెస్టులు చేయడం ఒక అలవాటుగా మార్చుకున్నాడని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైనవి. ఇది ఈడీ దర్యాప్తు ప్రక్రియలో పక్షపాతం లేదా దురుద్దేశాలు ఉన్నాయేమోఅనే అనుమానాలకు తావిస్తున్నాయని. చట్టాన్ని అమలు చేసే సంస్థ చట్ట పరిధిలోనే వ్యవహరించాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడకూడదని సుప్రీం కోర్టు వ్యాఖ్యలు పరోక్షంగా ఈ డి వ్యవహార శైలిని ప్రజల్లో ఆలోచింపజేస్తుంది..

## జూన్ 8,9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ

- తరతరాలుగా పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబం
- ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



వచ్చేనెల 8,9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ జరగనున్నది. మృగశిర కార్తె రోజు ఆస్తమా బాధితులకు ఆయుర్వేద పద్ధతిలో బత్తిని కుటుంబం తరతరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వేలాదిమంది ఈ ప్రసాదాన్ని తీసుకునేందుకు భారీగా తరలివస్తుంటారు. ఈ సందర్భంగా మంగళవారం బత్తిని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఈసారి సుమారు 5నుంచి 6 లక్షలమంది చేప ప్రసాదం తీసుకుంటారని అంచనా వేసినట్టు తెలిపారు. ఇందుకోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. చేప ప్రసాదం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తోపాటు తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున వస్తారని తెలిపారు. ఇది ఒక సంప్రదాయంగా వస్తున్న చికిత్సా పద్ధతి అని అన్నారు. ఈ ప్రసాదం తీసుకునే వ్యక్తులు కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుందని చెప్పారు. రోగుల సౌకర్యార్థం క్యూలైన్లు, నీటి సదుపాయం, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. కాగా, జూన్ 8,9 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

## పెట్టుబడుల ఆకర్షణకే మిస్ వరల్డ్ పోటీలు

### అందాల పోటీలతో రాష్ట్రానికి ప్రపంచస్థాయి గుర్తింపు: జూపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయలను ప్రపంచస్థాయిలో తీసుకెళ్లేందుకు 72వ మిస్ వరల్డ్ పోటీలు ఉపయోగపడతాయని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇవి కేవలం అందాల పోటీలు మాత్రమే కాదని, తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. హైటెక్‌సిటీలోని ట్రైడెంట్ హోటల్‌లో మంగళవారం పర్యాటకశాఖ ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ టూరిజం ప్రమోషన్ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చాలా రాష్ట్రాలు ఈ పోటీలను నిర్వహించేందుకు పోటీ పడ్డాయని, చివరికి తెలంగాణ ఆ అవకాశం దక్కించుకుందని వివరించారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్ అండ్ సీఈవో జులియ మోర్లే మాట్లాడుతూ తెలంగాణలో అద్భుతమైన టూరిజం ఉందని, వరల్డ్ క్లాస్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించేందుకు కావాల్సిన అన్ని అర్హతలు హైదరాబాద్‌కు ఉన్నాయని, అందుకే తెలంగాణను వేదికగా చేసుకున్నట్టు ఆమె పేర్కొన్నారు.

## బైకును ఢీకొట్టిన బస్సు.. ఒకరి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బైకు ను బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారులోని అలీసాగర్ లిఫ్ట్ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది వివరాలిలా ఉన్నాయి.నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఎడపల్లి నుండి జాన్కంపేట్ వైపు వెళ్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న జాన్కంపేట్ గ్రామానికి చెందిన పిట్ల గంగాధర్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనలో గాయపడ్డ క్షతగాత్రున్ని హుటాహుటిన 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

## ఓబులాపురం మైనింగ్ కేసులో 7గురికి శిక్ష ఖరారు

(మొదటి పేజీ తరువాయి)..



నిందితుల జాబితాలో చేరుస్తూ హైదరా బాదులోని సిబిఐ కోర్టులో దాఖలు చేశారు. సిబిఐ జాయిన్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ 219 సాక్షులను చరుస్తూ 3400 పత్రాలను సాధించి చరిత్ర సృష్టించారు. సిబిఐ కోర్టు చెడి లక్ష్మీనారాయణ సమర్పించిన పాత్రాలతో పాటు 219 మంది సాక్షులను సుదీర్ఘకాలంగా విచారిస్తూ చారిత్రాత్మక తీర్పును న్యాయవాదులతో క్రిక్కిరిసిన కోర్టులో వెల్లడించింది.మాజీ మంత్రి, ప్రస్తుత కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే గాలి జనార్ధన్ రెడ్డి తో పాటు, వి వి శ్రీనివాస్ రెడ్డి, వీడి రాజగోపాల్, లింగారెడ్డి, మోఫజ్ అలీ ఖాన్ లను దోషులుగా ప్రకటిం చడమే గాక వారికి జరిమానాలను సిబిఐ కోర్టు విధించింది. అక్రమ మైనింగ్ విషయంలో సిబిఐ డైరెక్టర్ జెడి లక్ష్మీ నారాయణ చేసిన కృషికి ఫలితం దక్కింది. అప్పట్లో జైలు జీవితం గడిపిన అనంతరం బెయిల్ పై విడుదలైన గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలో కళ్యాణ రాజ్య ప్రగతిపక్ష పార్టీని స్థాపించాడు. 2024 లో ఆయన మళ్లీ తన మాతృ సంస్థ అయిన భారతీయ జనతా పార్టీలో చేరాడు. ప్రస్తుతం ఆయన కర్ణాటకలోని గంగావతి శాసనసభకు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఏది ఏమైనా న్యాయం గెలిచింది నిందితులు శిక్ష అనుభవించడం పట్ల ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ సౌత్‌లో..మార్పులు

(మొదటి పేజీ తరువాయి)..

పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలని సూచించారు. ఈ కొత్త రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల విభాగం అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సమీక్షలో ఆర్అండ్‌బీ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, హెచ్ఎండీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాస పథకం అమలుపై బ్యాంకర్లతో సమావేశం

- ఈనెల 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం.
- పథకం జిల్లా సమన్వయకర్త టీ నాగిరెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ల సమావేశాలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడ్డాయి.రాజీవ్ యువ వికాసం పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లా లోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో పథకం జిల్లా సమన్వయకర్త టి. నాగిరెడ్డి పథకం మార్గదర్శకాలను వివరించి, ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ లు) మరియు బ్యాంక్ మేనేజర్లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో యం.పి.డీ.ఓ.లు, మున్సిపల్ కమీషనర్లు డెస్క్ వెరిఫికేషన్ పూర్తి చేసి వెంటనే సమర్పించాలని ఆయన సూచించారు. మే 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ జినుకల శ్యామ్ సుందర్ గారు బ్యాంకులు యం.పి.డీ.ఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పని చేసి, బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలన చేసి, దినసరి పరిశీలన పురోగతిని యం.పి.డీ.ఓల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. భువనగిరి, బిబినగర్, బొమ్మలరామారం, పోచంపల్లి, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూర్, రాజపేట, యాదగిరిగుట్ట మండలాల యం.పి.డీ.ఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా బీసీ మరియు మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీ యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ కె. శివరామకృష్ణ బ్రాంచ్ మేనేజర్లు, ఈ సమావేశంలో పాల్గొన్నారు

## రైతుల ఆవేదనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం..!

### ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



రైతుల ఆవేదనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ముడుపుగల్, శనిగపురం గ్రామాలలో వడ్లకోనుగోలు కేంద్రాలను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందిపడకుండా కాపాడిన కేసీఆర్ ఈ..రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణకు అన్ని రకాలుగా నష్టం వాటిల్లుతోందని వాపోయారు. పదేళ్ల పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు. రెండేళ్లకు విఫలమైన ప్రభుత్వాన్ని ఎందుకు తిడుతున్నారో మీరే అర్థం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జేరిపోతుల వెంకన్న గౌడ్, కందుకూరి వెంకటాద్రి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు, ప్రజల మధ్య సిఎం చిచ్చు

- మేనిఫెస్టోలో చెప్పిందే అడుగుతున్నారు
- అడ్డగోలుహామీలు ఇచ్చి ఇప్పుడు తప్పించుకునే యత్నం
- రేవంత్‌వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం
- తెలంగాణ దివాలాతీస్తే మీ కుటుంబ ఆస్తులు ఎలా పెరిగాయి?
- కెసిఆర్‌ను దూషిస్తే నాలుక చీరేస్తాం : బిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనాలోచిత వ్యాఖ్యలతో ఉద్యోగులు, ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందే ఉద్యోగులు అడుగుతున్నారని, కానీ సిఎం ఉద్యోగులను ప్రజల ముందు ఉద్యోగులను విలన్‌లుగా చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తారనే నమ్మకం లేక అడ్డగోలుగా హామీలు ఇచ్చారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల త్యాగాల గురించి ముఖ్యమంత్రికి ఇసుమంత కూడా తెలియదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తెలంగాణ ఎన్‌జిఒల త్యాగాల స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. ఉద్యోగాలు పోయినా.. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులపై సిఎం రేవంత్ రెడ్డి మాటలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీని, తమను ఎన్ని తిట్టినా భరించామని, కానీ తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బతినేలా సిఎం మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సిఎం అని ఆయన సోమవారం చేసిన వ్యాఖ్యలతో తేలిపోయిందని విమర్శించారు. ఆదాయం పెరిగిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టామని తెలిపారు. కానీ పరిపాలన చేతకాదని.. సిఎం రేవంత్‌రెడ్డి కాడి కిందపడేశారని విమర్శించారు. నాయకత్వ లోపం.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు పెట్టిన శాపం అని పేర్కొన్నారు.

దొంగ కాబట్టే దొంగ అని అంటున్నారు : రేవంత్‌రెడ్డి దొంగ కాబట్టే దొంగ అని అంటున్నారని కెటిఆర్ అన్నారు. నోట్ల కట్లతో దొరికిన రేవంత్ రెడ్డిని దొంగ కాక మరేంటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే.. అప్పు పుట్టడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ లాంటి ఎర్రి పార్టీ.. దొంగ చేతికి తాళాలు ఇచ్చిందని అన్నారు. రేవంత్ రెడ్డిని సిఎం చేసి..ఎఐసిసి, రాహుల్ గాంధీ చాలా పెద్ద తప్పు చేశారని పేర్కొన్నారు.

రేవంత్‌రెడ్డి కుటుంబం ఆస్తులు ఎలా పెరిగాయి..? : ఏడాదిలోనే సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబం ఆస్తులు ఎలా పెరిగాయని కెటిఆర్ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఫోర్త్ సిటీలో 2 వేల ఎకరాలు ఎలా కొన్నారని, రాష్ట్రం దివాలా తీస్తే అనుముల కుటుంబ ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని నిలదీశారు. రేవంత్ రెడ్డి తమ్ముడు రూ.వెయ్యి కోట్లతో స్వచ్ఛ బయో అనే కంపెనీ పెట్టారని, ఆయన అల్లుడు లగచర్లలో ఫార్మా కంపెనీ పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఒకవైపు దివాలా కోరు మాటలు.. మరోవైపు తెలంగాణ రైజింగ్ అంటున్నారని, ఇందులో ఏది వాస్తవం అని అడిగారు.

కెసిఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే నాలుక చీరేస్తాం : తమ అధినేత కెసిఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే ఇప్పటివరకు సహించామని, ఇకపై కెసిఆర్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే రేవంత్ రెడ్డి నాలుక చీరేసే పరిస్థితి వస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి సోదరుల అరాచకాల వలనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. అడ్డమైన మాటలు బంద్ చేసి.. రేవంత్ రెడ్డి బుర్ర పెంచుకోవాలని సూచించారు